# సమీక్ష

## కె. ప్రభావతీశాస్త్రి

అప్పటికి యే ఏడిసార్లో వరండాలోంచి వంట గదిలోకి వంటగదిలోంచి వరండాలోకి కాలు కాలిన పిల్లిలా తిరిగాడు శ్రీనివాసరావు


మరి అంత తొందరైతే యెలాగండీ చేస్తూనే వున్నాగా! ఎంత కొత్త ఆఫీసర్ అయితే మాత్రం అంత కంగారటండి! అక్కడ మీ ఆఫీసర్ మారాడే గాని యింట్లో పాత స్టవ్ స్థానంలో గ్యాస్ స్టవ్ రాలేదంటి త్వరగా తెమల్చడానికి కాసేపు అలా వరండాలో కూర్చుని చిన్న పిల్లకు హోంవర్కు చేసి పెడుతూ వుండండి ఉడికిన తర్వాత పిలుస్తాను అంది అనసూయమ్మ


అది కాదే అనసూయా! యీ కొత్త ఆఫీసర్ మహాముటికుడట! క్రమశిక్షణ అంటూ ప్రక్క వూర్లోని బ్రాంచిని గడగడలాడించార్ట! యిప్పుడు మా ప్రాణాల మీదికి వచ్చాడు


ఆయన మాత్రం మనిషే కదండి! కొద్ది ఆలస్యానికి సర్దుకు పోలేరా మరీ విపరీతం కాకపోతే

మరో సారైతే యెలాగో సర్ది చెప్పొచ్చు మరి తొలి రోజే అతని దృష్టిలో పడటం బావుండదు అంటూ వరండాలోకి నడిచాడు

ప్రతిరోజూ సరైన వేళకే ఆఫీస్ చేరాలనుకొంటాడు శ్రీనివాసరావు. పాపం... కుదిరి చావదే ..! యెప్పటి కప్పుడు యేవో అడ్డంకులు. శ్రీమతి కోరిక మీద కూరగాయలకు వెళ్లటం వలనో, సైకిల్ తీసుకొని ట్యూషన్ కెళ్లిన పెద్దాడు ఆలస్యంగా రావటం వలనో, చిన్న పిల్లకి హోంవర్కు చేయిస్తూ వుండటం వలనో, యిదిగో యిలా శ్రీమతి వంట జాప్యం వలనో... లేట్‌గా వెళ్లటం తప్పనిసరి అయింది. అందుకే ఆయనకు ఆఫీసులో 'లేట్







మాస్టారు' అని ముద్దు పేరు.

ఎంత తొందర చేసినా – అనుకొన్న ఆలస్యం కానే అయింది...!

ఆదరాబాదరా సైకిల్ తొక్కుకుంటూ ఆఫీస్ చేరుకొనే సరికి పావు గంట లేట్...!

బిక్కు బిక్కు మంటూ ఆఫీసు లోపల అడుగు పెట్టిన శ్రీనివాసరావు అక్కడి వాతావరణాన్ని చూసి – బిక్క చచ్చిపోయాడు. ఎవరి సీట్లో వారు కూర్చొని బుద్ధిగా పని చేస్తున్నారు. లేట్‌గా వచ్చిన తనను చూసి ముసి ముసిగా నవ్వుకొన్నారందరూ..! "లేట్ మాష్టారు యివాళైనా త్వరగా రాకూడదా..?' సన్నగా యెవరో అనటం విన్పించింది.

తొలిరోజే.. కొత్త బాస్ చేత చీవాట్లు తప్పవు. మౌనంగా తన సీటు వంక నడవబోయేంతలో –

"మిమ్మల్ని రాగానే అయ్యగారు కలవమన్నారు..." ముసి ముసి నవ్వుల మధ్య వార్త అందించాడు అటెండర్.

శ్రీనివాసరావుకి బి. పి. పెరిగింది.

దడ దడ కొట్టుకొంటున్న గుండెను అదుపులో పెట్టుకొంటూ – స్ప్రింగ్ డోర్ తెరచుకొని, లోపలకు అడుగు పెట్టి – దోషిలా తల వంచి నిల్చొన్నాడు. మెదడులో నిక్షిప్తమై వున్న అబద్ధాల దొంతర లోంచి... ఓ పుటను లాగి, "సార్...! ప్రతిరోజూ కరెక్ట్‌గానే వచ్చేవాడ్ని. యీ రోజు సైకిల్ ఎక్కబోయేంతలో... క్యారియర్ పడిపోయింది. మళ్లీ సర్దుకొని...."

మాస్టారూ.! మీరిక్కడ ' అంటూ లేచి తన దగ్గర కొస్తున్న ఆఫీసర్‌ను - తలవంచుకొనే క్రీగంట చూసి ఆశ్చర్యపోయాడు శ్రీనివాసరావు

ఆయన జ్ఞాపకాల పొరలలో కదలిక.

గుర్తుకు తెచ్చుకొనే ప్రయత్నంలో ఆలోచన .

"నేను మాస్టారూ! భాస్కర్‌ని మీకు జ్యోతి మిడిల్ స్కూల్‌లో స్టూడెంట్‌ని '

'ఓం భాస్కర్ .. గుర్తుకు వస్తూంది."

చిన్ననాటి భాస్కర్ రూపాన్ని ప్రస్తుత రూపంతో సమన్వయం చేసుకొంటూ అన్నాడు

శ్రీనివాసరావుని కుర్చీలో కూర్చోబెట్టి, తన సీట్లో కూర్చున్నాడు భాస్కర్

"అవును మాస్టారూ! భావి పౌరులను ఆదర్శవంతులుగా తీర్చిదిద్దాలనే తపన కలిగిన మీరు - ఆ వృత్తిని వదలి. యిలా యిక్కడ " అడిగాడు భాస్కర్

"అన్నీ అనుకొన్నవి అనుకొన్నట్లు జరగవు బాబూ! ఆ రోజుల్లో క్రమశిక్షణ - ఆదర్శం .' అంటూ యెంత ఆరాటపడే వాడినో మీకు గుర్తుండే వుంటుంది. .' ఆ క్రమశిక్షణే నాకీ మార్పు తెచ్చి పెట్టింది నేను పని చేస్తున్న స్కూల్ ప్రవేట్ యాజమాన్యం క్రింద పనిచేసేది కదా! అందులో ఫీజు చెల్లించి చదివే వారిలో - శ్రీమంతుల పిల్లలు యెక్కువ మంది వుండేవారు వారిలో యెక్కువ మంది సరదాకోసం చదివేవారేగాని చదువుకోసం వచ్చేవారు కాదు వారు యెలాంటి అల్లరి చేసినా భరించాలేగాని - మందలించ కూడదు ! అయినా మన సొప్పక అప్పుడప్పుడూ యెవరో ఒకరిని మందలించటం. యాజమాన్యంచేత మందలింపబడటం జరిగేది ! క్రమశిక్షణ యెవరికి కావాలి ? చివరకు వుద్వాసన తప్పలేదు..."

"పిల్లల భవిష్యత్తుకోరే మీలాంటి వారిని, ఆ పవిత్రమైన వృత్తిలోంచి తొలగించటం ఘోరం మాస్టారూ!"

"అక్కడనుండి తప్పుకొన్నాక - ఒక పుణ్యాత్ముడు నామీదగల అభిమానంతో యీ కంపెనీలో గుమాస్తా వుద్యోగానికి రెకమెండ్ చేశారు అప్పట్నించి యిలా యీ కుర్చీకి, టేబిల్‌కు, షెల్ఫ్‌కు.

## 'క్రమశిక్షణ'

అలవాటుపడి రొటీన్ జీవితం గడుపుతూ వున్నాను " వేదన పొంగి, కళ్ళు చెమ్మగిల్లాయి హృదయం తేలికపడింది.

'మీ పట్ల యెంత పొరపాటు జరిగిపోయింది మాస్టారూ! భావి తరాల భవిష్యత్తుకోసం - మీరు తీసుకొనే శ్రద్ధ, పొందే తపన నాకు బాగా గుర్తుంది ఆ రోజుల్లో - మొదట్లో మీ మాటలు విపరీతమనిపించినా, నాటి మీ మాటల ప్రేరణే నన్నో నిజాయితీ ఆఫీసర్‌ను చేయగలిగింది మీరు చెప్పిన ప్రతిమాటతోనే నేను నా జీవితపు బాటను మలచుకొన్నాను.. యిప్పుడు పావుగంట ఆలస్యమైనందుకు మీ రెంత వ్యథను చెందారో చూస్తుంటేనే తెలుస్తుంది.

"మరి నా ఆలస్యం .' ఆశగా భాస్కర్‌వంక చూశాడు

"భలేవారండి .. యివే మాటలు మరెవరో చెప్పివుంటే - కట్టుకథలను కొనేవాడ్ని - స్వయంగా మీరే చెప్పాక..! నా ఆదర్శమూర్తిని తప్పుపట్టేంత గొప్పవాడ్ని కాలేదు మాస్టారూ. "

శ్రీనివాసరావు యీసారి నిజంగా తలవంచుకొన్నాడు

తను క్రమశిక్షణ నేర్పించిన భాస్కర్ - తను దోషిలానిలబడి అతనికే కట్టు కథలు చెప్పాల్సిన దుస్థితి' కళ్ళు చెమ్మగిల్లి. చెంపల వెంబడి నీళ్ళు కారసాగాయి.

భాస్కర్ త్రుళ్ళిపడి, "అదేంటి మాస్టారూ , యిప్పుడేమైందని అన్నాడు.


'లేదు భాస్కర్. నేను మీ ముందు ఓడిపోయాను క్రమశిక్షణతో మెలగమని ఒకనాడు అరచి గీపెట్టిన నేను వాటిని పూర్తిగా మర్చిపోయాను కాలవాహినిలో తగిలిన దెబ్బలకు రాటు దేలకపోగా - నాలోని ఆశయాలు, ఆదర్శం. కరిగిపోయాయి అన్నిటినీ గాలికి వదిలేశాను పరిస్థితులు నన్నీస్థాయికి దిగజార్చాయి యింట్లోని సాధారణ యిబ్బందులు - ఆఫీసర్ల అలసత్వం. యేదో కట్టుకథలు చెప్పి ఒప్పించటమో నాలుగు అక్షింతలు వేయించుకొని సరిపెట్టుకోవటమో జరుగుతూంది నిజం భాస్కర్ యివాళ మీతో చెప్పిన సంఘటన వాస్తవంకాదు అందుకే సిగ్గు పడుతున్నాను క్షమించమని అడిగేందుకూ నోరు రావటం లేదు " తలవంచుకొన్నాడు శ్రీనివాసరావు

నో . నో అంతమాట అనకండి పరిస్థితులు మనపై చూపే ప్రభావాలకు ఒక్కోసారి తట్టుకోవటం కష్టమే! మీరు యిప్పటి విషయం మర్చిపోయి - పాత మాస్టారిలా మాకు ఆదర్శం కండి. అదే నా కోరిక " అన్నాడు భాస్కర్

చెమ్మగిల్లిన కళ్ళను తుడుచుకొని - డోర్ తెరచుకొని - తన సీట్లో కూర్చున్నాడు శ్రీనివాసరావు

తర్వాత మరెప్పుడూ ఆలస్యంగా రాలేదు.

లేట్ మాస్టారు - లేటెస్ట్ మాస్టారుగా మారిపోయాడు □




## సంక్రాంతి సంబరాలు

వావి వరుసల పరిహాస వచనములకు;
నిండు పంబరముల రమణీయతలకు;
శ్రేయమున్ గూర్చునట్టి ఆత్మీయతలకు;
పౌష్య లక్ష్మి స్వాగత గీతి పలుకునంట.
 చురుకుగ జూచెడి కన్నుల
 మరదలి సరసాల శోభ మాటు వడంగన్
 మురిపెమ్ముల, మ్రొజాల; ను
 క్కిరి బిక్కిరియాయె బావ - కిమ్మనకుండన్.
తలుపు వెనుక నిలిచి - తల యోరగా బెట్టి -
మగని జూచుచున్న, మనుమరాలి
అత్రమరసి అవ్వ - "అసి! నీవెంత అ
సాధ్యురాల" వనుచు చరచె బుజము.
 ముద్దు ముద్దుగ దోసెడు ముద్దబంతి
 పూలు చెండుగ జుట్టి - కొప్పున నమర్చి
 కనుల యెదుట మహాలక్ష్మి కదలినట్లు
 తెలుగు నారి ముదమ్మున గులుకుచుండు.
మనసొక మయూరమై - నృత్య మండపమ్ము
గృహముగా - శోభ లొల్కంప- గృహిణి తగిన
రీతి కరతాళ గతుల సంప్రీతి గూర్ప
సంక్రమణ నవ్య నాట్యమ్ము సలుపు నరుడు
 ముక్కు వంకరయైనను మొగము చక్క
 నిది సుమా! యన "చాలులే! నీవు మాట
 లాడకుము నోరు వంక మీ అన్న కనుచు"
 వదినతో - అడబడుచు వివాదపడియె.
ఉప్పు పొడి గల్పి తాంబూల మొసగె నాడ
బడుచునకు ప్రేమ నొల్కించి వదినగారు-
అయ మాయకురాలేమొ! అట్టి నమలి
గలగలా నవ్వె యిచ్చిన గడుసు కత్తె.

—బృందావనం రంగాచార్యులు